## బీఆర్‌ఎస్ మండలస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలి

పెంట్లవెల్లి, అక్టోబర్ 27 : ఈనెల 31న మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ మండలస్థాయి కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు వేంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలపై గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి వివరించాల్సిన బాధ్యత మనందరికీ ఉందన్నారు. 70 ఏండ్లలో జరగని అభివృద్ధి సీఎం కేసీఆర్ సారథ్యంలో కేవలం పదేండ్లలో కనివిని ఎరగని అభివృద్ధి చేశారన్నారు. 20 ఏండ్లుగా ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్న మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు చేయలేని అభివృద్ధి పనులను ఎమ్మెల్యే బీరం గెలిచిన ఐదేండ్లలో కొల్లాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టించారన్నారు. చేసిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకుపోయేందుకు ఈనెల 31న మండల కేంద్రంలో రాజాఫంక్షన్ హాల్‌లో ఉదయం 11 గంటలకు మండలస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహిస్తారన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి హాజరు కానున్నారు. కావున మండలంలోని వివిధ గ్రామాల నుంచి, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి



కేతేపల్లిలో నీటినిల్వ ప్రదేశాలు పరిశీలిస్తున్న హెల్త్ ఆఫీసర్

పాన్‌గల్, అక్టోబర్ 27 : పరిసరాల పరిశుభ్రతతోపాటు ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామయ్య అన్నారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని కేతేపల్లిలో పరిసరాలు, డ్రైనేజీలు, నీటినిల్వ ప్రదేశాలను పరిశీలించారు. నీటినిల్వతో మలేరియా, డెంగీ తదితర రోగాల బారిన పడే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది సుమనశ్రీ, రాంచందర్, సతీశ్, శ్రీలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి హరిత, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

## అక్రమ కట్టడాలు నిర్మిస్తే కఠిన చర్యలు

చిన్నంబావి, అక్టోబర్ 27 : ప్రభుత్వ స్థలంలో అక్రమంగా కట్టడాలు నిర్మిస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఎంపీడీవో రవినారాయణ హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రభుత్వ స్థలంలో మండలంలోని పెద్దమారుర్‌కు చెందిన కొందరు వ్యక్తులు రాత్రివేళలో షాపును నిర్మించారు. విషయం తెలుసుకున్న అధికారులు వెంటనే అక్రమంగా నిర్మించిన షాపును జేసీబీ సహాయంతో కూల్చివేయించారు. ఎవ్వరైన ప్రభుత్వ స్థలంలో అక్రమంగా కట్టడాలు నిర్మిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమంగా షాపును నిర్మించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ స్థలాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన సూచించారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీ



కట్లబండ సమీపంలో తనిఖీలు నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు

ఉప్పునుంతల, సెప్టెంబర్ 27 : మండలంలోని కట్లబండ సమీపంలో శుక్రవారం ఎస్సై గురుస్వామి ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో ముమ్మరంగా వాహనాలను తనిఖీ చేశారు. ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేక బలగాలు మండల కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా తనిఖీలను ముమ్మరం చేశారు. తనిఖీలో స్థానిక పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ భరోసా.. పేదలకు 'ఆసరా'

- 3711 మంది లబ్ధిదారులు.. ప్రతినెలా రూ.93,05,208 పంపిణీ
- గ్రామాల్లో తోబుట్టువుగా సేవలందిస్తున్న ఎమ్మెల్యే బీరం



వీపనగండ్లలో లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బీరం (ఫైల్)

వీపనగండ్ల, అక్టోబర్ 27 : కేసీఆర్ భరోసాతో.. ఆసరా పథకంతో పేదలకు గుండె ధైర్యం కల్పించి.. మండలంలో మొత్తం 3,711 మంది లబ్ధిదారులకు పింఛన్ ప్రతినెలా రూ.93,05,208 పంపిణీ చేస్తూ ఆత్మీయతను చాటుకున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి గ్రామాల్లో ఆదరించాలని అనేక మంది ఆశ పథకం లబ్ధిదారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, బీడీ కార్మికులు, హెచ్‌ఐవీ వంటి సమస్యలతో బాధపడుతున్న వారి సమస్యలను నిత్యం పరిష్కరిస్తూ.. ప్రతిగ్రామంలో ప్రతిఒక్కరి సమస్యను పరిష్కరించుకుంటూ ఆత్మీయతను చాటుతూ.. కొడుకులా, అన్నలా, తోబుట్టువుని తలపిస్తూ.. సేవలందిస్తున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిని ఆదరించి సీఎం పేరు ప్రతిష్టతను పెంచాల్సిన బాధ్యత ఉం దని పలువురు ఆ సరా పథకం లబ్ధిదారులు పలువు రు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నా రు. మండలంలో 14 గ్రామ పంచాయతీలు ఉండగా.. బొల్లారం గ్రామంలో 425 మంది, గోపల్‌దిన్నేలో 268 మంది, గోవర్ధనగిరిలో 294మంది, కల్వరాలలో 567మంది, కొర్లకుంటలో 36 మంది, నాగర్లబండ తండా, 52 మంది, పుల్గర్‌చర్లలో 288 మంది, రంగవరంలో 29 మంది, సంపత్‌రావుపల్లిలో 152 మందికి, సంగినేనిపల్లిలో 439 మంది, తూంకుంటలో 422 మంది, వల్లభాపురంలో 123, వల్లభాపురం తండాలో 45 మందికి ఆసరా పథకం పింఛన్లను పంపిణీ చేస్తున్నారు. మండలంలో 3,711 మంది లబ్ధిదారులకు ప్రతినెలా రూ.93,05,208 చొప్పున ఏడాదికి రూ.11,16,62,496 పంపిణీ చేస్తున్నారు. ఐదేండ్ల పాలనలో దాదాపుగా రూ.56 కోట్లను వీపనగండ్ల మండలానికి పంపిణీ చేస్తున్నారు. ఇదిలా ఉంటే ప్రస్తుతం బీఆర్‌ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో ప్రకారం విడుతల వారిగా ఆసరా పింఛన్లకు రూ.5016 పెంచడం వలన అనేకమంది పేదలు లబ్ధిపొందే అవకాశం ఉంటుందని ..కారు గుర్తుకు ఓటు వేసి కొల్లాపూర్‌తో పాటు రాష్ట్రంలో గులాబీ జెండాను ఎగురవేయాలని పలువురు సామాన్య ప్రజలు కోరుకుంటున్నారు.

### పింఛన్‌తో ధైర్యంగా ఉంటున్నాం



తెలంగాణ రాకముందు రూ.200 మాత్రమే పెన్షన్ వస్తుండే.. తెలంగాణ ఏర్పడిన తరువాత కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన ప్పటి నుంచి పెరుగుతూ వస్తుంది. ప్రస్తుతం వృద్ధులకు రూ.2వేలు ప్రభుత్వం అంద జేస్తుంది. అదేవిధంగా నా చిన్న కుమారుడు దివ్యాంగుడు కావడంతో రూ.4వే లు కేసీఆర్ ప్రభుత్వం అందజేస్తుంది. అంతేకాక కల్యా ణలక్ష్మి, రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలు కేసీఆర్ అమలు చేయడం చాలా బాగుందన్నారు. ఇప్పుడు కూడా అసెంబ్లీ ఎన్నిక ల్లో కారు గర్తుకే ఓటు వేసి కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిగా చూడాలని ఉంది.

- ఇటికల రాముడు, వీపనగండ్ల

# కాంగ్రెస్ పార్టీని బొందపెడదాం



విలేకరులతో మాట్లాడుతున్న దేవని కుమార్

- దేవనికుమార్ రైతులకు పిలుపు

కొల్లాపూర్, అక్టోబర్ 27 : రైతుబంధు, దళితబంధు ఆపాలని కోరుతూ కేంద్ర ఎన్నికల సంఘానికి ఏఐసీసీ నాయకుడు, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావుఠాక్రే లేఖ రాసి ఫిర్యాదు చేయడం సిగ్గుచేటని తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షుడు దేవనికుమార్ మాదిగ విమర్శించారు. రైతు ప్రయోజనాలను దెబ్బకొట్టే చర్యలకు పాల్పడే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అసెంబ్లీ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి బొందపెట్టాలని ఆయన తెలంగాణ రైతాంగానికి ఆయన విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆ సంఘం నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజకీయంగా బీఆర్‌ఎస్ అభ్యర్థులు లబ్ధిపొందుతారన్న అక్కస్సుతో దళితబంధు, రైతుబంధు పథకాలను ఆపాలని కాంగ్రెస్ నాయకుడు మాణిక్‌రావుఠాక్రే ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడంతో ఓట్ల కోసం ఇంటి ముందుకొచ్చే కాంగ్రెస్ నాయకులను తరిమికొట్టాలని ఆయన దళితులు, రైతులకు పిలుపునిచ్చారు. ఈ స్కాంగ్రెస్ నాయకులు రైతుల ప్రయోజనాలకు బదులుగా పొట్టలు కొట్టే చర్యలకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. అందుకే ఆ పార్టీ అభ్యర్థులను ఎన్నికల్లో చిత్తుగా ఓడించి రాజకీయ సమాధికడుదామని, సబ్బండవర్గాల సత్తా ఏంటో చూపిద్దామని ఆయన అన్నీ వర్గాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి కారు గుర్తుకు ఓటేసి కొల్లాపూర్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. వయస్సు మీద పడిన జూపల్లికి పదవికాంక్ష తీరలేదని ఆయన విమర్శించారు. సమావేశంలో ఆ సంఘం నాయకులు కురుమయ్య , రాముడుమాదిగ, చారకొండమల్లి తదితరులున్నారు.

## పిల్లల ఎదుగుదలపై దృష్టి కేంద్రీకరించాలి

- జిల్లా స్త్రీ, శిశుసంక్షేమశాఖ అధికారిణి వెంకటలక్ష్మి




అంగన్‌వాడీల సమావేశంలో మాట్లాడుతున్న వెంకటలక్ష్మి

కొల్లాపూర్, అక్టోబర్ 27 : అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లల ఎదుగుదలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని జిల్లా స్త్రీ, శిశుసంక్షేమశాఖ అధికారి వెంకటలక్ష్మి సూచించారు. శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఐసీడీఎస్ క్లస్టర్ సమావేశం సీడీపీవో వెంకటరమణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు లోపపోషణ ఉన్న పిల్లలను గుర్తించాలన్నారు. వారిని ఆర్‌బీఎస్‌కే డాక్టర్‌కు రెఫర్ చేయాలని సూచించారు. ఈ విషయంలో టీచర్లు, ఆయాలు సమయపాలన పాటించాలన్నారు. ప్రతిఒక్కరూ కూడా అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీస్కూల్ టైం టేబుల్ ప్రకారం నడపాలని ఆమె సూచించారు. గర్భిణులపైన ప్రత్యేకశ్రద్ధ వహించాలని ఆమె టీచర్లకు చెప్పారు. కార్యక్రమంలో ఏసీడీపీవో అనంతలక్ష్మి, జిల్లా పోషణ అభియాన్ కోఆర్డినేటర్ విజ్ఞాన్, ఆర్‌బీఎస్‌కే డాక్టర్ వినోద్‌కుమార్,సూపర్‌వైజర్లు శోభారాణి, శ్వేత, భాగ్యలక్ష్మి,దుర్గా,జయలలిత తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబానికి రూ.10 లక్షల చెక్కు అందజేత

వంగూరు, అక్టోబరు 27 : మండలంలోని రంగాపూర్ తండాకు చెందిన బానావత్ గోపి ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందాడు. కల్వకుర్తి ఏపీజీవీబీ బ్యాంకులో ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ క్రింద ప్రమాదబీమా చేసుకున్నాడు. శుక్రవారం మంజూరైన రూ.10లక్షల చెక్కును మృతుడి భార్య సుగుణకు ఆర్ఎం రంజిత్ అందజేశారు. కార్యక్రమంలో నోడల్ అధికారి రమేశ్, బ్రాంచ్ మేనేజర్ సంతోశ్, షీల్డ్ ఆఫీసర్ వినోద్‌కుమార్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



మృతుడి భార్యకు చెక్కును అందజేస్తున్న ఆర్ఎం రంజిత్